తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
3 జూలై 2026
పేజీలు : 08
Follow :




## కేశంపేటలో ఆసుపత్రా...లేక అరణ్యమా..?

**రోగుల ప్రాణాలతో నిర్లక్ష్యపు చెలగాటం!**

- చెట్ల కొమ్మలు, తీగలతో కప్పుకున్న కేశంపేట ప్రభుత్వాసుపత్రి
- తిరగని ఫ్యాన్లు, వెలగని లైట్లు.. చినిగిన పడకలతో రోగుల అవస్థలు
- సిబ్బంది కొరతతో వైద్యసేవలు అస్తవ్యస్తం







రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి) :

రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అడవిని తలపిస్తుంది అసలే వర్షాకాలం కావడంతో ఆసుపత్రి చుట్టూ ఏపుగా పెరిగిన చెట్లు పిచ్చి మొక్కలు సైతం తిగలతో ఆసుపత్రి కిటికీలో నుండి లోపలికి దర్శనమిస్తున్న పట్టించుకునే వారె కరువయ్యారా అన్న చందంగా మారింది దీనికి తోడు సమస్యల వలయంతో కొట్టుమిట్టాడుతుంది ఆసుపత్రి చుట్టు పెద్దపెద్ద పిచ్చి మొక్కలు చెట్లు పెరగడంతో ఏకంగా ఆసుపత్రి కిటికీలో నుండి  కొమ్మలు ఆసుపత్రిలోకి దర్శనమిస్తున్నాయి ఇప్పటికే చాలాసార్లు పాములు రావడంతో స్థానికులు గమనించి చంపివేశారు ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఆస్పత్రి ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయింది ఇది ఇలా ఉంటే ప్రభుత్వ ఆసుపత్రిలో కరెంటు తీగలు బోర్డుల సమస్యతో పాటు తిరగని ఫ్యాన్లు వెలగని లైట్లు చినిగిన బెడ్స్ రోగుల అవస్థలు పడుతున్నారు ఆసుపత్రికి కిటికీలు సరిగ్గా పనిచేయక ఆసుపత్రికి వచ్చే రోగులకు కట్టే కాటన్ క్లాత్ కిటికీలకు కట్టేశారు కనీసం స్టాప్  కూర్చోవడానికి కుర్చీలు ఫర్నిచర్ లేక మందులను కిటికీల దిమ్మెలపై పెట్టి రోగులకు మందులను అందిస్తున్నారు సిబ్బంది సరిపడ బెడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు నలుగురు ఉండాల్సిన స్టాఫ్ నర్స్ కు ఒక్కరు మాత్రమే ఉన్నారని మిగతా సిబ్బందిని సబ్ సెంటర్ల నుంచి తీసుకొచ్చి ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. నీటి సమస్యతో మరుగుదొడ్లు మూత్రశాలలు వాడుకలో లేకుండా పోతున్నాయని దీంతో ఈగలు దోమల బెడదతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు ప్రతిరోజు ఆసుపత్రికి సుమారు 80 మంది వరకు రోగులు వస్తుంటారు అందులో ఎక్కువగా పాముకాటుకు రోడ్డు ప్రమాదాలకు గురైన వారు వస్తుండడంతో సౌకర్యాలు లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చే  రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

## బండ చెరువులో అక్రమ నిర్మాణాలు

- అక్రమ నిర్మాణాలలో ఎవరి వాటా ఎంత..?
- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం.
- నోటీసులు జారీ చేసి వసూలు.
- సీజ్ చేసిన భవనాలలో గృహప్రవేశాలు.



లోపలి పేజిలో

## భూహక్కు సభకు పోలీసుల భారీ అడ్డుకట్ట

- ఉప్పల్ బాగాయత్‌లో ఉద్రిక్త వాతావరణం
- చెంగిచెర్లకు వేదిక మార్చినా అక్కడా మోహరింపు
- పలువురికి నిరోధక అరెస్టులు
- 250 గజాల స్థల హామీ అమలు చేయాలని ఉద్యమకారుల డిమాండ్



ఉప్పల్, జూలై 2 (జనం సాక్షి):
తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ బాగాయత్‌లో నిర్వహించాలని ప్రతిపాదించిన భూహక్కు సభకు పోలీసులు అడ్డుకట్ట వేశారు. శాంతిభద్రతల మిగితా 2లో




## శ్రీ చైతన్య పుస్తక దోపిడీ బట్టబయలు

- ప్రిన్సిపల్ ఆఫీస్‌కు సీల్...ఎంఆర్‌పీ మాయ
- తాండూరులో శ్రీ చైతన్య దందాపై సంఘాల దండయాత్ర
- పాఠ్యపుస్తకాల అధిక ధరల దందా

## ప్రజల ప్రాణాలకు బాధ్యత ఎవరిది?

*నాలాలు శుభ్రం చేయలేని ఇంజనీరింగ్ శాఖ... 20 రోజులుగా నాలా బంద్*

- ఇంజనీరింగ్ శాఖకు మాత్రం చీమకుట్టినట్టూ లేదు!
- ఎఇ రాజీవ్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన శూన్యం
- ఫోన్ ఎత్తరు... ఆఫీసులో ఉండరు... ప్రజలకు కనిపించరు!
- ప్రమాదం జరిగాకే మేల్కొంటారా? అని మండిపడుతున్న స్థానికులు





నాలాల సుందరీకరణ పేరుతో కోట్ల ఖర్చు...
నాలపై మాత్రం నిర్లక్ష్యమే!
జనంసాక్షి
29 Jun 2026 - Page 1
https://epaper.janamsakshi.org/clip/508674

లోపలి పేజిలో

# ప్రజల ప్రాణాలకు బాధ్యత ఎవరిది..?

**కూకట్ పల్లి, జులై 2 ( జనంసాక్షి):**
జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం నిర్లక్ష్యానికి మూసాపేట్‌లోని వసుంధర హాస్పిటల్ వెనుక ఉన్న ప్రధాన నాలా ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోంది. దాదాపు 20 రోజుల క్రితం భారీ చెట్లు నాలాలో విరిగి పడటంతో పాటు రక్షణ గోడ కూలిపోయింది. అప్పటి నుంచి మురుగు నీటి ప్రవాహం పూర్తిగా నిలిచిపోయి, చెత్త, పిచ్చిమొక్కలు పేరుకుపోయి నాలా దుర్వాసన వెదజల్లుతోంది. అయినా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు మాత్రం ఒక్కసారి కూడా అక్కడికి వచ్చి పరిస్థితిని పరిశీలించిన దాఖలాలు లేవని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై మూసాపేట్ సర్కిల్ ~ాజు రాజీవ్‌కు పలుమార్లు ఫోన్ చేసినా స్పందన లేదని, కార్యాలయానికి వెళ్తే అందుబాటులో ఉండరని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జీతాలు తీసుకుంటున్న అధికారులు, ప్రజలకు మాత్రం కనిపించకుండా తప్పించుకుంటున్నారని విమర్శిస్తున్నారు.



### ఇదేనా నాలాల సుందరీకరణ?

కోట్ల రూపాయల ప్రజాధనంతో నాలాల అభివృద్ధి పేర్లు చెప్పుకోవడం తప్ప, క్షేత్రస్థాయిలో నిర్వహణ మాత్రం పూర్తిగా గాలికొదిలేశారని స్థానికులు అంటున్నారు. నాలాలో మురుగు నిలిచిపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం నెలకొంది. భారీ వర్షం వస్తే మురుగు నీరు కాలనీల్లోకి చేరి ప్రజల ఇళ్లలోకి ప్రవహించే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నాలాల ఆక్రమణలు, నిర్లక్ష్యంపై వరుసగా వార్తలు వెలువడుతున్నా ఇంజనీరింగ్ శాఖ మాత్రం "ఐ డోంట్ కేర్" అన్నట్లుగా వ్యవహరిస్తోందని ప్రజలు మండిపడుతున్నారు. ఫిర్యాదులు, మీడియా కథనాలు, ప్రజల విజ్ఞప్తులు... ఏవీ అధికారులను కదిలించలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### జోనల్ కమిషనర్‌కు స్థానికుల విజ్ఞప్తి

మూసాపేట్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం పనితీరుపై జోనల్ కమిషనర్ వెంటనే విచారణ జరిపి, నాలాలో పడిపోయిన చెట్లు, కూలిన గోడ శిథిలాలను అత్యవసరంగా తొలగించి మురుగు నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించాలని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# భూహక్కు సభకు పోలీసుల భారీ అడ్డుకట్ట

పరిరక్షణ దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా ఉప్పల్, పరిసర ప్రాంతాల్లో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.సభ నిర్వహించాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఉద్యమకారుల ఇళ్ల వద్దకు వెళ్లి పలువురిని నిరోధకంగా అరెస్టు చేసి ఉప్పల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో గజ్జెల సత్యరాజ్ గౌడ్, కోరావత్ కృష్ణా నాయక్, కృష్ణ, జాన్, గణేష్, వెంకటేష్, ప్రణయ్ తదితరులు ఉన్నారు.

సభ ఉప్పల్ బాగాయత్‌లో సాధ్యం కాకపోవడంతో నిర్వాహకులు చెంగిచెర్ల బొల్లిగూడెం పారిశ్రామిక ప్రాంతానికి వేదిక మార్చారు. అయితే అక్కడ కూడా పోలీసులు భారీగా మోహరించి ఏర్పాట్లను తొలగించారు. టెంట్లు, కుర్చీలు, స్టేజ్ సామగ్రిని తొలగించడంతో ఉద్యమకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఉద్యమకారులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది త్యాగాలు చేశారని, రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇంతవరకు అమలు కాలేదని విమర్శించారు. హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణే తమ ప్రధాన బాధ్యత అని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం ఉప్పల్ బాగాయత్, చెంగిచెర్ల బొల్లిగూడెం పారిశ్రామిక ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది.

# శ్రీ చైతన్య పుస్తక దోపిడీ బట్టబయలు

**తాండూరు జూలై 2(జనంసాక్షి) :**ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తూ పాఠ్యపుస్తకాలను ఎంఆర్‌పీ కంటే రెట్టింపు ధరలకు విక్రయిస్తున్న తాండూరు శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యంపై విద్యార్థి, ప్రజా సంఘాలు గురువారం మెరుపు దాడి చేశాయి. తల్లిదండ్రుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన మండల విద్యాధికారి (ఎంఈఓ) పాఠశాల ప్రిన్సిపల్ కార్యాలయాన్ని సీజ్ చేసి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో పుస్తకాల విక్రయాల్లో భారీ అవకతవకలు జరుగుతున్నాయని తల్లిదండ్రులు సీఐటీయూ, కేవీపీఎస్, పీడీఎస్‌యూ, టీఎస్ఎమ్మెచ్‌పీఎస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ హక్కుల పోరాట సమితి నాయకులకు ఫిర్యాదు చేశారు. దీంతో నాయకులు పాఠశాలకు చేరుకుని ఆరా తీశారు. నిబంధనలను ఉల్లంఘించి పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. స్కూల్ అకౌంటెంట్ బాలవర్ధన్ రెడ్డి తన వ్యక్తిగత ఫోన్‌పే నంబర్‌కు డబ్బులు పంపాలని ఒత్తిడి చేస్తున్నారని, చెల్లించిన వారం తర్వాత పుస్తకాలు ఇస్తామని చెబుతున్నారని ఆరోపణ. అక్రమాలు బయటపడకుండా రాత్రిపూట ఇళ్లకు పుస్తకాలు పంపుతున్నారు.అకౌంటెంట్‌పై కుల వివక్ష ఆరోపణలు రావడంతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్.

విషయాన్ని ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లగా  వెంటనే పాఠశాలను సందర్శించారు. విచారణ అనంతరం ప్రిన్సిపల్ ఆఫీసును సీజ్ చేసి, కీలక రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.

తాండూరులో ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న ఇతర ప్రైవేటు పాఠశాలలు, బుక్ స్టాల్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎమ్మెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహాబ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కే. చంద్రయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో జెడ్సీ నారాయణ్ అమిత్ ఆకస్మిక తనిఖీ

**శేరిలింగంపల్లి, జూలై 02 (జనంసాక్షి) :**
శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ గురువారం శేరిలింగంపల్లి లో ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. లింగంపల్లి అండర్‌పాస్, మోడల్ రోడ్ మరియు బొటానికల్ గార్డెన్ ఫుట్‌పాత్ ప్రాంతాల్లో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ పర్యటనలో ప్రధానంగా ప్రస్తుత మౌలిక సదుపాయాల స్థితిని అంచనా వేయడం, మెరుగుపరచాల్సిన ప్రాంతాలను గుర్తించడం, ప్రజా సౌకర్యాలు, రహదారి భద్రత మరియు పట్టణ సౌందర్యాన్ని పెంపొందించేందుకు పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై ప్రత్యేక కార్యాచరణను రూపొందించి ముందుకు సాగాలని నిర్ణయించినట్లు జెడ్సీ తెలిపారు. లింగంపల్లి అండర్‌పాస్ వద్ద వర్షాకాలంలో ఏర్పడే నీటి నిలుపుదల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. మోడల్ రోడ్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు, బొటానికల్ గార్డెన్ వద్ద పాదచారులకు సౌకర్యవంతమైన ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేసేందుకు తగిన



సూచనలను అందజేయడం జరిగిందని ఆయన వివరించారు. అధికారులకు ప్రతిపాదిత పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలియజేశారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పనులు చేపట్టాలని, సకాలంలో వాటిని పూర్తి చేయడం ద్వారా ప్రజలకు అధికారుల పట్ల నమ్మకంతో కూడిన గౌరవభావాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గంచెరువు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం గురించి నోటిఫికేషన్

**ఆలయ కమిటీ ఈవో శాంత కుమార్**

**మోమిన్ పేట జూలై 02 ( జనం సాక్షి)**
వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలం దుర్గంచెరువు గ్రామంలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం యొక్క ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం గురించి నోటిఫికేషన్ విడుదలైనట్లు ఆలయ కమిటీ ఈవో శాంత కుమార్ తెలిపారు గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ దుర్గం చెరువు గ్రామంలో ఉన్న శ్రీ భ్రమరాంబ సాహిత్య మల్లికార్జున స్వామి దేవస్థానం ఆలయ ధర్మకర్త ల మండలి సభ్యుల నియామకం గురించి దరఖాస్తులు తీసుకోవాలని ఆయన తెలిపారు ఈ దరఖాస్తులను,ఉప కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైద్రాబాద్ వారు నోటిఫికేషన్ విడుదల చేశారు..ఆసక్తి గల వారు 20 రోజులలో జిల్లా సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా బొగ్గులకుంట,తిలక్ రోడ్, హైద్రాబాద్ కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలని ఆలయ శాంత కుమార్ తెలిపారు

# బండ చెరువులో అక్రమ నిర్మాణాలు


- అక్రమ నిర్మాణాలలో ఎవరి వాటా ఎంత..?
- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం
- నోటీసులు జారీ చేసి వసూలు
- సీజ్ చేసిన భవనాలలో గృహప్రవేశాలు

**మల్కాజిగిరి జులై 2 (జనంసాక్షి) :**
మౌలాలి సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. సెక్షన్ అధికారి సంగీత కనుసన్నల్లో గతంలో అనేక అక్రమ నిర్మాణాలు జరిగాయని, ప్రస్తుతం కూడా అవే యథేచ్ఛగా కొనసాగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాల శ్రీనివాస్ వీటికి అడ్డుకట్ట వేసి, కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ కట్టడాలపై ప్రజావాణిలో ఫిర్యాదులు చేసి స్థానిక ప్రజలు విసిగిపోతున్నారు. నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసి కూల్చివేతలు,సీజింగ్ చేపట్టకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా గోప్యంగా ఉంచి మధ్యలోనే న్యాక్ ఇంజనీర్ ప్రజ్వల్సె టిల్మెంట్లు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.గతంలో సీజ్ చేసిన బిల్డింగ్ లలో గృహప్రవేశాలు జరిగిపోయాయని స్థానికులు మండిపడుతున్నారు,

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనకడుగు వేయడానికి లంచాలే కారణమా? లేక అందరూ వాటాలు పంచుకుం టున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బండ చెరువులోని ఎఫ్‌టిఎల్ స్థలాలలో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా రెండు భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఎలాంటి సెట్ బ్యాకులు లేకుండా, అక్రమ అంతస్తులతో నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. వీటికి నోటీసులు జారీ చేసినప్పటికీ, కూల్చివేతలు చేయకుండా అధికారులు మౌనంగా ఉండిపోవడం వెనుక పెద్ద







ఎత్తున లంచాలు చేతులు మారి ఉంటాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. జీహెచ్ఎంసీకి రావలసిన ఆదాయానికి భారీగా గండి కొట్టి అధికారులు జేబులు నింపుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఏసీపీ బాల శ్రీనివాస్ భారీగా అక్రమాలను పెంచి పోషించారనే విమర్శలు కూడా ఉన్నాయి. అక్రమ నిర్మాణాల ప్రోత్సాహం వెనుక న్యాక్ ఇంజనీర్ ప్రజ్వల్ చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది, దానికి అధికారులు సైతం పూర్తి సహకారం అందిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

ఇప్పటికైనా డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ లు స్పందించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకుని ఈ అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటారో లేదో వేచి చూడాలి.

# వంట నూనెల ప్రాధాన్యంపై డా.మతీన్ అన్సార్ అవగాహన

- జీఈఎఫ్ ఇండియా-ఐపీఈఎన్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో పోషకాహార సదస్సు



**ఖైరతాబాద్, జూలై 02 (జనం సాక్షి) :** జీఈఎఫ్ ఇండియా, ఇండియన్ అసోసియేషన్ ఫర్ పేరెం టరల్ అండ్ ఎంటరల్ న్యూట్రిషన్(ఐపీఈఎన్ ఇండియా) హైదరాబాద్ చాప్టర్ సంయుక్తంగా 'పో షకాహార పరిజ్ఞానం, రైస్ బ్రాన్ ఆయిల్ యొక్క రోజువారీ విలువ' అంశంపై పోషకాహార సదస్సును నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో పోషకాహారని పుణులు, డైటీషియన్లు, ఆరోగ్య సంరక్షణ నిపుణు లు, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు. న్యూట్రి షనిస్ట్ డా.మతీన్ అన్సార్ ఆహారంలోని కొవ్వుల ప్రాముఖ్యత, నివారణ పోషకాహారం, ఆరోగ్యక రమైన వంట నూనెల ఎంపికపై శాస్త్రీయ వివరాలు వెల్లడించారు. రైస్ బ్రాన్ ఆయిల్లో ఒరైజనాల్, టో కోఫెరోల్స్, టోకోట్రైనోల్స్ వంటి పోషకాలు ఉండ టంతో పాటు, ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపారు. అయితే ఏ ఒక్క నూనె లేదా ఆహారం ఆరోగ్యానికి హామీ కాదని, సమతుల్య ఆహారం, ఆరోగ్యకర జీవనశైలి ముఖ్య మని పేర్కొన్నారు. ఐపీఈఎన్ తెలంగాణ చాప్టర్ జనరల్ సెక్రెటరీ సుజాత స్టీఫెన్ మాట్లాడుతూ ప్రజారోగ్య మెరుగుదలకు పోషకాహార అవగాహన కీలకమని, ఆరోగ్య నిపుణుల మధ్య జ్ఞాన వినిమ యానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడ తాయని అన్నారు. ఫ్రీడమ్ హెల్దీ కుకింగ్ ఆయిల్స్ మార్కెటింగ్ హెడ్ చేతన్ పింపల్‌ఖుటే మాట్లాడు తూ వినియోగదారులకు విశ్వసనీయమైన పోషకా హార సమాచారాన్ని అందించడం తమ లక్ష్యమని తెలిపారు. ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్లో 10,000 పీపీఎం కంటే ఎక్కువ ఒరైజనాల్‌తో పాటు సహజ యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయని పేర్కొన్నారు. సమతుల్య పోషకాహారం, క్రమం తప్పని శారీరక శ్రమ, సరైన వంట నూనెల ఎంపికతో ఆరోగ్యకర జీవనశైలిని అవలంబించాలని నిపుణులు సూచించారు

# నవాబ్‌పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా రావుగారి వెంకట్ రెడ్డి

- టీపీసీసీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన చేవెళ్ల ఎమ్మెల్యే
- పార్టీ బలోపేతానికి సమష్టి కృషి చేస్తాను
- నూతన అధ్యక్షుడికి కృతజ్ఞతలు
- మండలంలో కాంగ్రెస్‌ను మరింత బలపరుస్తాం



**నవాబ్‌పేట్, జూలై 2 (జనం సాక్షి):** కాంగ్రెస్ పార్టీ నవాబ్‌పేట్ మండల నూతన అధ్యక్షుడిగా రావుగారి వెంకట్ రెడ్డిని ఏకగ్రీవంగా నియమించారు. గురువారం ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.
నూతన అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా నియమించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వహించి నవాబ్‌పేట్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. సీనియర్ నాయకులను గౌరవిస్తూ, యువతకు ప్రాధాన్యత ఇస్తూ అంతర్గత వివాదాలకు తావు లేకుండా అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి మార్గనిర్దేశకుడిగా పని చేస్తానని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, నవాబ్‌పేట్ మండల పీసీసీ చైర్మన్ రామ్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు బల్వంత్ రెడ్డి తదితరులు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ధారాసింగ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగన్ రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, ప్రభాకర్, రంగారెడ్డి, దేవయ్య, రవీందర్ రెడ్డి, యాదవ్ రెడ్డి, మాణిక్యం, ప్రకాష్, రవి, గోపాల్, జంగయ్య, రాజేందర్, బాలరాజ్, రాజశేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నంది వనపర్తిలో పీహెచ్‌సీని వెంటనే ప్రారంభించాలి

## డీఎంహెచ్‌ఓకు సర్పంచ్ బృందం వినతి

**యాచారం, జూలై (జనం సాక్షి) :** యాచారం మండలం నంది వనపర్తి గ్రామంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభంపై నెలకొన్న జాప్యంపై స్థానికంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. గ్రామంలో పీహెచ్‌సీ ఏర్పాటు కోసం కేటాయించిన పాత సబ్ సెంటర్ భవనానికి అన్ని రకాల మరమ్మతులు పూర్తి చేసి, రంగులు వేసి సిద్ధం చేసినప్పటికీ, గత నాలుగు నెలలుగా అధికారులు దీనిని ప్రారంభించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో గ్రామంలో దోమల ఉధృతి, కలుషిత నీటి సమస్యలు పెరిగి సీజనల్ వ్యాధులు (డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్) ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. అత్యవసర వైద్యం కోసం గ్రామస్తులు మైళ్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తూ, నంది వనపర్తి గ్రామ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులు రంగారెడ్డి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారిని కలిసి వినతిపత్రం అందజేసారు.గ్రామీణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కేంద్రాన్ని తక్షణమే, యుద్ధప్రాతిపదికన అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్య హక్కు కోసం జరిగిన ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్రకాంత్, మాలి ఎలీషా పాల్గొన్నారు.

# అమృతలో ఐసీఆర్ఎమ్-26కు పరిశోధనా పత్రాల స్వీకరణ ప్రారంభం

**ఖైరతాబాద్, జూలై 02 (జనం సాక్షి) :** అమృత విశ్వ విద్యాపీఠం ఆధ్వర్యంలో డిసెంబర్ 17-19, 2026 తేదీల్లో అమృతపురి క్యాంపస్‌లో జరగను న్న ఐఈఈఈ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ రోబో టిక్స్, మెక్ట్రానిక్స్(ఐఆర్ఎమ్-26) కోసం పరిశోధ నా పత్రాల స్వీకరణ ప్రారంభమైనట్లు హ్యూమాని టేరియన్ టెక్నాలజీ(హెచ్యూటీ) ల్యాబ్స్ డైరెక్టర్, ఐఈఈఈ-26 ఆర్గనైజింగ్ చైర్ డా.రాజేష్ కన్నన్ మేగలింగం గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడు తూ పత్రాల సమర్పణకు జూలై 15, 2026 చివరి తేదీ అని తెలిపారు. ఐఈఈఈ కేరళ సెక్షన్, ఐఈ ఈఈ రోబోటిక్స్, ఆటోమేషన్ సొసైటీ సహకారంతో హైబ్రిడ్ విధానంలో నిర్వహించే ఈ సదస్సులో ఎంపికైన పత్రాలను ఐఈఈఈ ఎక్స్‌ప్లోర్ లో ప్రచు రించి స్కోపస్ లో ఇండెక్స్ చేయనున్నట్లు తెలిపా రు. రోబోటిక్స్, మెకట్రానిక్స్, ఏఐ, ఆటోమేషన్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఇంటెలిజెంట్ సిస్టమ్స్ ప్రధా నాంశాలుగా ఉంటాయని తెలిపారు. యువ పరి శోధకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సదస్సులో ప్రధాన ప్రసంగాలు, వర్క్‌షా ప్‌లు, రోబోటిక్స్ పోటీలు, రోబో ఎక్స్‌పో, ఈవీ ఎక్స్ పో నిర్వహించనున్నట్లు చెప్పారు.

# బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీజీపీ సి.వి.ఆనంద్‌కు వినతి

## మత్తులో వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి చైర్మన్ బూడిద రామ్‌రెడ్డి




**ఇబ్రహీంపట్నం, జూలై 2(జనం సాక్షి) :** రోడ్లపై ప్రయాణించే వాహనదారులు ఎలాంటి మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపకుండా 24 గంటల పాటు నిఘా ఉంచాలని, నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్ ని కోరారు. గురువారం ఫౌండేషన్ సభ్యులతో కలిసి డిజిపి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన, సమాజంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై సుదీర్ఘంగా చర్చించారు. కేవలం మద్యం మత్తు మాత్రమే కాకుండా డ్రగ్స్, గంజాయి మరియు తీవ్ర నిద్రమత్తులో వాహనాలు నడిపే వారి వల్ల అమాయకుల ప్రాణాలు పోతున్నాయని డిజిపి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఈ నాలుగు రకాల మత్తు పదార్థాలను గుర్తించే అత్యాధునిక పరీక్ష కిట్లు అందుబాటులో ఉన్నందున, అనుమానితులకు తనిఖీలు నిర్వహించి పాజిటివ్ వచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో ప్రస్తుత యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, సైబర్ నేరాల బారిన పడకుండా దూరంగా ఉండాలనే ఉద్దేశంతో, బి ఆర్ ఆర్ ఫౌండేషన్ తరపున ప్రత్యేకంగా రూపొందించిన అవగాహన వాల్ పోస్టర్‌ను డిజిపి సి.వి. ఆనంద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సమాజ హితం కోసం ఫౌండేషన్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని డిజిపి అభినందించారు

# ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘన

- ఉప్పల్ మాస్టర్‌చెఫ్ రెస్టారెంట్‌కు 25 వేల జరిమానా
- నిల్వ గది, వంటశాలలో ఈగలు, బొద్దింకలు సంచారం
- మాంసాహార పదార్థాలు తగిన ఉష్ణోగ్రతలో భద్రపరచకపోవడం
- సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం
- నిరంతర తనిఖీలు.. లైసెన్సుల రద్దు వరకు చర్యలు




**ఉప్పల్, జూలై 2 (జనం సాక్షి):** ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఎంఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆహార భద్రత అధికారులు జూలై 1న ఉప్పల్ క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న మాస్టర్‌చెఫ్ రెస్టారెంట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో పలు తీవ్రమైన లోపాలు వెలుగులోకి రావడంతో రెస్టారెంట్ యాజమాన్యం పై కఠిన చర్యలు చేపట్టారు. తనిఖీల అనంతరం రెస్టారెంట్‌కు ₹25 వేల జరిమానా విధించడంతో పాటు, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని ఆదేశిస్తూ అధికారిక నోటీసు జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. నిర్ణీత గడువులోపు లోపాలను సరిచేయకపోతే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిల్వ గది, వంటశాల, భోజన ప్రదేశాల్లో ఈగలు, ఇంటి బల్లులు, బొద్దింకలు సంచరిస్తూ కనిపించడం ఆందోళన కలిగించింది. ఆహార పదార్థాలు సిద్ధం చేసే ప్రాంతాల్లో క్రిమికీటకాలు ఉండటం వల్ల ఆహారం కలుషితమై వినియోగదారుల ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదం ఏర్పడే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. మాంసాహార పదార్థాలను తగిన ఉష్ణోగ్రతలో భద్రపరచకపోవడం, వండిన వండని ఆహార పదార్థాలను వేర్వేరుగా నిల్వ చేయకపోవడం, ఆహార పదార్థాలను మూతలు లేకుండా బహిరంగంగా ఉంచడం వంటి తీవ్ర లోపాలు బయటపడ్డాయి. అలాగే శీతలీకరణ పరికరాల ఉష్ణోగ్రతలను ప్రతిరోజూ నమోదు చేయాల్సిన రికార్డులు నిర్వహించక పోవడం, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం కూడా నిబంధనలకు విరుద్ధమని అధికారులు గుర్తించారు.ఎంఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని రెస్టారెంట్లు, హోటళ్లు, బేకరీలు, భోజన కేంద్రాల్లో ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆహార భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. వినియోగదారులు కూడా ఆహార పదార్థాల నాణ్యతపై అనుమానం వచ్చినప్పుడు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.




## అత్తాపూర్ బీబీక్యూ నేషన్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

**రాజేంద్రనగర్,జూలై2(జనంసాక్షి) :** అత్తాపూర్‌లోని ఉప్పర్‌పల్లి పిల్లర్ నెం.178 వద్ద ఉన్న బీబీక్యూ నేషన్ రెస్టారెంట్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. తనిఖీల్లో కుళ్లిపోయిన, గడువు ముగిసిన చికెన్, మటన్, చేపలు, ప్రాన్స్, కేక్‌లను స్వాధీనం చేసుకున్నారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలపై ఎక్స్‌పైరీ తేదీలను మార్చి మళ్లీ వినియోగిస్తున్నట్లు గుర్తించినట్లు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సౌమ్య తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన ఆహారాన్ని విక్రయిస్తున్నట్లు గుర్తించి, స్వాధీనం చేసుకున్న పదార్థాలను ధ్వంసం చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## అనుమతులు లేకుండా ఇసుక డంపింగ్
### కేసు నమోదు

**శంషాబాద్, జూలై2 (జనంసాక్షి) :** శంషాబాద్ మండలంలోని మల్కారం గ్రామంలో సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా ఈసీ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలించి సర్వే నంబర్లు 6, 7లో డంప్ చేసిన ఘటనపై శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. తహసీల్దార్ కె. అమరలింగం గౌడ్ ఫిర్యాదు మేరకు మల్కారం గ్రామానికి చెందిన కొత్త భిక్షపతి రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి తెలిపారు.

## మహేశ్వరం పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

**మహేశ్వరం,జూలై2(జనంసాక్షి):** మహేశ్వరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు జులై ఒకటవ తేదీ నుంచి ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు గురువారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. పాలిసెట్ 26 ప్రవేశ పరీక్ష ద్వారా సీటు పొందిన విద్యార్థులు, పాలిసెట్ 26 ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు, పాలిసెట్ 26 రాయని పదవ తరగతి క్లాస్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.దరఖాస్తు ఫారాలను మహేశ్వరం పాలిటెక్నిక్ కళాశాలలో లభిస్తాయన్నారు. పాలిసెట్ 26 హాల్ టికెట్ ర్యాంక్ కార్డ్ , ఎస్ఎస్సి మెమో,స్టడీ సర్టిఫికెట్లు (4 వ తరగతి నుంచి పదవ తరగతి)టిసీ, రెసిడెన్సి సర్టిఫికెట్, కుల, ఆదాయ ధ్రువీకరణ మొదలగు జిరాక్స్ కాపీలను జత చేసి జూలై 3 సాయంత్రం 4 గంటల వరకు ఇవ్వాలన్నారు.దరఖాస్తు చేసిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లను తగిన రుసుము, ప్రాసెసింగ్ ఫీజుతో గవర్నమెంట్ మహేశ్వరం పాలిటెక్నిక్ కళాశాల జూలై 4 ఉదయం 10 గంటలలోపు హాజరుకావాల్సి ఉంటుంది. సివిల్ ఇంజనీరింగ్ లో 19 సీట్లు, బిల్డింగ్ సర్వీసెస్ ఇంజనీరింగ్ 32 సీట్లు,మెకానికల్ ఇంజనీరింగ్ 7 సీట్లు ,సెమీ కండక్టర్ టెక్నాలజీ 10 సీట్లు,ఇతర వివరాలకు 8465039668ను సంప్రదించాలన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న సర్పంచులు



**కొడంగల్, జూలై 2 (జనం సాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో నిర్వహించిన కొడంగల్ హౌసింగ్ ఏఈ భాస్కర్ వివాహ వేడుకల్లో కోడంగల్ మండల సర్పంచులు పెద్ద నందిగామ ఆవుటి చన్ బస్ కుమార్, ఉడిమేశ్వరం కుమ్మరి శ్రీనివాస్, కస్తూరిపల్లి లక్ష్మణ్ గౌడ్, హుస్సేన్‌పూర్ దొడ్ల అంజిలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగారం పట్లోళ్ల మదన సింహారెడ్డి తదితరులు నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# నాచారంలో వెస్లీ కో ఎడ్యుకేషన్ హైస్కూల్‌లో గోల్డెన్ జూబ్లీ సంబరాలు

### 800 పూర్వ విద్యార్థుల సమ్మేళనం.. ఆట, పాటలతో అలరించిన టీచర్లు, పూర్వ విద్యార్థులు

**నాచారంజూలై2(జనంసాక్షి) :**




నాచారంలోని వెస్లీ కో ఎడ్యుకేషన్ హై స్కూల్ పాఠశాల గోల్డెన్ జూబ్లీ 50 ఇయర్స్ సంబరాలను పాఠశాల పూర్వ విద్యార్థులు గురువారం రోజున ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్లు,1965 సంవత్సర నుండి చదివిన పూర్వ విద్యార్థుల నుండి 2025 వరకు చదివిన విద్యార్థులు సుమారు 800 మంది పాల్గొన్నారు.

అనంతరం పాఠశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హెడ్ మాస్టర్ మాట్లాడుతూ,స్కూల్ నడపడం లో తమ జీవితం మొత్తం కూడా విద్యార్థుల నడుమ గడపడం ఒక గొప్ప దేవుడు ఇచ్చిన వరం అని అన్నారు. ఎంతో మంది జీవితాలను రూపు దిద్దిన మన స్కూల్ కి నేను చాలా ఎక్కువ గా రుణపడి ఉన్నాను అని హెడ్ మాస్టర్ స్వామి దాస్ తెలిపారు. పూర్వ విద్యార్థులు ప్రతి సంవత్సరం వీడ్కోలు పలికి, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొనడం కూడా చాలా సంతోషం, దానితో పాటు తీరని లోటును కూడా మనసుకు గుర్తుండి పోయినట్టు అన్నారు. ఊహ తెలియని వయసులో వెస్లీ స్కూల్ లో అడ్మిషన్ పొంది, తల్లిదండ్రులు వద్ద తక్కువ సమయం ...మా వద్ద చాలా సమయం గడిపిన మీరే మాకు చాలా గుర్తుకు ఉంటారు అని అన్నారు.మాకు పుట్టిన మా పిల్లల కన్నా మీతో నే మాకు ఎక్కువ సమయం గడిపే ఈ టీచర్ వృతిని ఇచ్చిన దేవుడు కి రుణపడి ఉంటాను అని స్కూల్ హెడ్మాస్టర్ స్వామి దాస్ అన్నారు.



లెక్కల మాస్టర్ రామప్ప మాట్లాడుతూ....గత కొన్ని సంవత్సరాలుగా నా ఆలోచన ఒక్కటే అది, మన స్కూల్ లో చదువుకున్న ప్రతి సంవత్సరం కూడా విద్యార్థుల పరిచయం ప్రస్తుతం ముగింపు గా ఉంది అని.మేము పాఠశాల లో ప్రస్తుతము పాఠాలు చెప్పకపోయినా కూడా ఇప్పటి విద్యార్థులకు సైతం మాకోసం పరిచయం ఉన్నట్టుగా మాకు తెలియడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు..మన స్కూల్ లో చదివిన విద్యార్థులు ప్రస్తుతం సమాజం లో మంచి హోదాలో ఉన్నారు,చాలా మంది జీవితాలను కూడా మీరు సహాయ పడి, వారికి ఉన్నత స్థాయిలో జీవితం బాగుపడేలా కృషి చేస్తున్నారు అని చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.చదువు లేని వ్యక్తి మన సమాజం లో ఉండకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు.

పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... ఊహ తెలియని వయసులో పాఠశాల లో చేరిన తమకు చదువు నేర్పి,చదువు తో పాటు, మంచి, చెడు లని తెలియపరచి, సమాజం కోసం అవగాహన కల్పించడం వల్ల నే మేము ఈ రోజు సమాజం లో ఇలా గర్వంగా ఉన్నామని విద్యార్థులు అన్నారు. విద్యా నిగూఢ గుప్తమగు విత్తము,చదువు రాజులు దాచిన బంగారం కన్నా చాలా విలువైనది. అంతటి గొప్ప వరం, చదువును అందించిన ప్రతి ఉపాధ్యాయులకి పాదాభివందనం అని వెస్లీ స్కూల్ విద్యార్థులు తమ ప్రసంగాలతో తమ మనసులోని మాటలతో భావాలను వ్యక్తపరిచారు.



## ఎర్రగడ్డ ఆసుపత్రిలో కౌన్సిలింగ్ సేవలు

### నెల రోజుల్లో 17 మంది రోగులు కుటుంబాల చెంతకు

**ఖైరతాబాద్, జూలై 02 (జనంసాక్షి) :** రోగులకు సహాయం చేయడానికి హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ (హెచ్హెచ్ఎఫ్)తో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎర్రగడ్డ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ (ఐఎంహెచ్) చేతులు కలిపింది. ఈ కలయికతో ప్రత్యేక సైకియాట్రిక్ సోషల్ కౌన్సిలర్ల బృందాన్ని రంగంలోకి దించారు. చికిత్స పూర్తయినా.. కుటుంబ సభ్యులు తీసుకెళ్లని రోగులను తిరిగి వారి ఇళ్లకు చేర్చడమే లక్ష్యంగా ఇది ప్రారంభమైంది. ఈ కౌన్సిలింగ్ సేవల ద్వారా గత 30 రోజుల్లో 17 మంది రోగులను తమ కుటుంబాల చెంతకు చేర్చారు. ఈ ప్రత్యేక కౌన్సిలింగ్ సేవలను, రోగుల కోసం ఆధునీకరించిన మౌలిక వసతులను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ సూపరింటెండెంట్ డాక్టర్ కే శివప్రసాద్ ఈరోజు అధికారికంగా ప్రారంభించారు. ఈ కౌన్సిలింగ్ సేవలు ఆసుపత్రిలోని వివిధ విభాగాలలో అందుబాటులో కలవు. డిశ్చార్జ్ వార్డ్, డీ-అడిక్షన్ వార్డ్, క్లినికల్ సైకాలజీ విభాగం, ఇన్-పేషెంట్ వార్డులు, ఓపీడీ బ్లాక్, ఫార్మసీ బ్లాక్లో కౌన్సిలర్లు రోగులకు సహాయం అందిస్తారు. ఆసుపత్రి జారీ చేసిన రోస్టర్ (విధి విధానాల పట్టిక) ప్రకారం మొత్తం ఐదుగురు సైకియాట్రిక్ సోషల్ వర్కర్లను విధుల్లో నియమించారు. ఇద్దరు డిశ్చార్జ్ వార్డ్, డీ-అడిక్షన్ వార్డులో, ఒక్కరు క్లినికల్ సైకాలజీ వార్డులో, ఇద్దరు ఓపీడీ విభాగంలో సేవలందిస్తారు. ఈ కౌన్సిలింగ్ సేవలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 17 మంది రోగులు విజయవంతంగా తమ కుటుంబాలతో తిరిగి కలిశారు.



## పోస్ట్ వర్కర్లకు ఘన సత్కారం

**హైదరాబాద్ :** పోస్టల్ వర్కర్ డే సందర్భంగా స్కై ఫౌండేషన్ స్కై కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలోని పోస్టాఫీసుల్లో సేవలందిస్తున్న పోస్ట్ వర్కర్లను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశాము. ఈ కార్యక్రమంలో స్కై ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ వై. సంజీవ కుమార్, ఉపాధ్యక్షులు ఓ. పావని మాట్లాడుతూ సమాజానికి నిశ్శబ్దంగా సేవలందిస్తున్న పోస్టల్ ఉద్యోగుల సేవలను గుర్తించి ప్రోత్సహించాలి అనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాము. ఈ సందర్భంగా జి. దివ్య జ్యోతి, జి. శిల్ప, సృజన, ఆర్. రాజారావు, డి. సుధాకర్, ఎన్. సురేష్, భూక్యా రాజ్యానాయక్, భమాణనాయక్, పి. రాఘవేందర్, ఎం. వెంకటేష్, డి. గొంగరాజు, బి. నర్సిములు, షేక్ జహంగీర్ అలీ తదితరులను ఘనంగా సత్కరించి సర్టిఫికెట్లు అందజేశారు. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ, ఇప్పటి వరకు మా సేవలను ఈ విధంగా గుర్తించి సత్కరించిన సందర్భం లేదు. తొలిసారిగా స్కై ఫౌండేషన్ మా కష్టాన్ని, మేము చేస్తున్న సేవలను గుర్తించి గౌరవించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఈ సత్కారం మా జీవితంలో చిరస్మరణీయమైన మధురస్మృతిగా నిలిచిపోతుంది అని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# వర్షాకాలం ముగిసేదాకా అధికారుల మధ్య సమన్వయం అవసరం



**శేరిలింగంపల్లి, జూలై 02 (జనంసాక్షి) :** వర్షాకాలంలో ఇటు ప్రభుత్వం, అటు ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోకుండా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగి విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన పేర్కొన్నారు. ఈ మేరకు సమస్యలను అధిగమించడానికి సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే జాయింట్ యాక్షన్ టీమ్స్ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించిన దరిమిలా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టిజిఐసిసిసి ఆధ్వర్యంలో నిర్వహించిన జాయింట్ యాక్షన్ టీమ్స్ ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొని, వర్షాకాలంలో వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే చర్యలను సిఎంసి కమిషనర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్లు, పోలీసు శాఖ, హైడ్రా, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి, అగ్నిమాపక శాఖ, ఎన్డిఆర్ఎఫ్, భారత వాతావరణ శాఖ(ఐఎండి) మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ వరదలు, వాతావరణ అంచనాలు, సహాయక చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ, విపత్తు స్పందన, జాయింట్ యాక్షన్ టీమ్స్ యొక్క బాధ్యతలువంటి అంశాలపై నిపుణులు ఆహుతులకు అవగాహన కల్పించారు. సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో సకాలంలో చర్యలు చేపట్టాలని సూచించారు. భారత వాతావరణ శాఖ నుండి ఒక గంట, రెండు గంటల ముందస్తు ప్రాంతాల వారీ వర్షపాతం అంచనాలు అందేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, తద్వారా ముందస్తు చర్యలు చేపట్టడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. వర్షాకాలానికి సంబంధించిన అన్ని పనులను స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలుగా విభజించి అమలు చేయాలని, తక్షణ సమస్యల పరిష్కారంతోపాటు శాశ్వత పరిష్కారాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ సంబంధిత అధికారులకు సూచించారు. వర్షాకాలంలో సమర్థవంతమైన సమన్వయం, వేగవంతమైన స్పందన మరియు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.





# సర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయండి

### అధికారులకు జెడ్ సి నారాయణ్ అమిత్ ఆదేశం

**శేరిలింగంపల్లి, జూలై 02 (జనంసాక్షి) :** 'సర్' ప్రక్రియను మరింత వేగవంతం చేయడం ద్వారా నిర్ణీత గడువులో సమర్థవంతంగా పూర్తి చేయాలని శేరిలింగంపల్లి జోన్ ఈఆర్వో నారాయణ అమిత్ ఆదేశాలను జారీ చేశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ సర్కిల్ పరిధిలో సర్ – 2026 ఎన్నిమరేషన్ ఫారాల పంపిణీ ఆన్లైన్ అప్డేషన్ ప్రక్రియను గురువారం ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. ఇందులో భాగంగా క్షేత్ర సిబ్బందితో మాట్లాడి ఫారాల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫారాల పంపిణీలో కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువు లోపల పనిని పూర్తి చేయడం ద్వారా షేర్ లింగంపల్లి జోన్ సామర్థ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం, అంకితభావంతో కృషి చేయడం ఎంతో అవసరమని జెడ్ సి పునరుద్ఘాటించారు. ఆన్లైన్ అప్డేషన్లో ఎలాంటి జాబ్ ఏం లేకుండా పూర్తి పారదర్శకతతో ప్రక్రియను నిర్వహించాలని సిబ్బందికి ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. ఈ క్రమంలో మక్త మహబూబ్పేట్, మయూరి నగర్, హఫీజ్పేట్ ఏరియాలో ఆయన క్షేత్ర పరిశీలన గావించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా జవాబుదారీతనంతో పనిచేసే ప్రతి దశలోనూ నాణ్యత ప్రమాణాలను పాటించడం ద్వారా దిగ్విజయం చేయాల్సిన బాధ్యతను శేరిలింగంపల్లి జడ్సీ నారాయణ్ అమిత్ ఎత్తిచూపారు.



## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రతను తగ్గించడం పథకం ప్రకారం జరుగుతున్న కుట్ర

**కొడంగల్, జూలై 2 (జనం సాక్షి):** డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గారికి భద్రత కుదింపుపై కొడంగల్ మండల కేంద్రంలో స్వేరోస్, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు ఎర్రన్పల్లి శ్రీనివాస్, స్వేరోస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు బోడ వెంకటేష్, బీసీ సేన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ దేశ రక్షణ, సమగ్రత కోసం 26 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించారని, లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయనకు గత ప్రభుత్వం కల్పించిన భద్రతను ప్రస్తుతం తగ్గించడం పథకం ప్రకారం జరుగుతున్న కుట్రగా భావిస్తున్నామని వారు ఆరోపించారు. గతంలో కల్పించిన బుల్లెట్ప్రూఫ్ వాహనం, భద్రతా సిబ్బంది, 2o2 ఎక్స్ కేటగిరీ భద్రతను వెంటనే పునరుద్ధరించాలని స్వేరోస్, ప్రజా సంఘాల తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో స్వేరోస్, వివిధ ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గౌరీగల కృష్ణతో పాటు పలువురు స్వేరోస్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## హోమ్‌విస్టా భివండిలో కొత్త తయారీ కేంద్రం ప్రారంభం

**ఖైరతాబాద్, జూలై 02 (జనం సాక్షి) :** హోం విస్టా తన అనుబంధ సంస్థలు హోం లాన్, డిజైన్ కేఫ్ కోసం మహారాష్ట్రలోని భీవాండిలో 56 వేల చదర పు అడుగుల విస్తీర్ణంలో సమీకృత తయారీ, గిడ్డం గి కేంద్రాన్ని ప్రారంభించిందని ఆ సంస్థ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటన లో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ కేంద్రం ఉత్తర, పశ్చిమ భారతదేశంలో పెరుగుతున్న డి మాండ్‌ను తీర్చడంతో పాటు, హోమ్‌లేన్, డిజైన్ కేఫ్‌లను ఒకే ఉమ్మడి తయారీ వ్యవస్థ కిందకు తీసుకువస్తుందని తెలిపారు. రూ.2.8 లక్షల కోట్ల విలువైన భారత హోమ్ ఇంటీరియర్స్ పరిశ్రమలో ప్రామాణీకరణ, నాణ్యత, వేగవంతమైన డెలివరీ లక్ష్యంగా ఈ పెట్టుబడి చేపట్టినట్లు సంస్థ తెలిపా రు. కేంద్రంలో అధునాతన సీఎన్సీ మెషీనింగ్ సెం టర్లు, ఆటోమేటెడ్ బీమ్ సాలు, ఎడ్జ్-బ్యాండింగ్ సిస్టమ్‌లు, రోబోటిక్ ఫినిషింగ్ టెక్నాలజీలు, కన్వే యర్ ఆధారిత అసెంబ్లీ లైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉత్పత్తి నిర్వహణ కోసం హోమ్‌విస్టా అభివృద్ధి చేసిన ఏఐ ప్లాట్‌ఫామ్ స్పేస్ క్రాఫ్ట్ తో పాటు ఎస్ఏపీ ఆధారిత ప్రొడక్షన్ ట్రాకింగ్ సిస్ట మ్‌లను వినియోగిస్తున్నట్లు తెలిపారు.



## దూసకల్‌లో ఘనంగా శ్రీ గడ్డ మైసమ్మ దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవం

**జనంసాక్షి ఫరూఖ్ నగర్ :** ఫరూఖ్‌నగర్ మండలం దూసకల్ గ్రామంలో శ్రీ గడ్డ మైసమ్మ దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. బాగం కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఆలయంలో నిర్వహించిన మహోత్సవానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆలయాలు గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యత, సోదరభావం, భక్తిని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఆలయ నిర్మాణం, పునః ప్రతిష్ట కోసం కృషి చేసిన బాగం కృష్ణయ్య యాదవ్‌ను అభినందిస్తూ, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బాగం కుమార్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, చాట్ల రమేష్, పాపయ్య యాదవ్, బాలు, కావలి అశోక్ యాదవ్, శివ కుమార్, కె. విష్ణు, కుమ్మరి రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, బి. నర్సింలు, మల్లెల రవి, శంకరయ్య యాదవ్, శివ, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బూర్గులలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై ఆర్డీఓ సరిత ఆకస్మిక తనిఖీ



**ఫరూఖ్‌నగర్ (జనంసాక్షి) :** షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల గ్రామంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని షాద్‌నగర్ ఆర్డీఓ ఎన్.ఆర్. సరిత పరిశీలించారు. ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను తనిఖీ చేసి, ప్రతి అర్హత కలిగిన ఓటరికి తప్పనిసరిగా ఫారం అందేలా చూడాలని బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. పూర్తి చేసిన ఫారాలను సకాలంలో తిరిగి స్వీకరించి, వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఫరూక్ నగర్ తాసిల్దార్ సిహెచ్ నాగయ్య, బి ఎల్ ఓ లు, పెంటయ్య, చెంద్రయ్య, శ్రీలత లు పాల్గొన్నారు.

## బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుల నియామకం





**బోడుప్పల్, జూలై 2 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):** బోడుప్పల్ సర్కిల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా డివిజన్ అధ్యక్షులను నియమించారు. నూతనంగా 9వ డివిజన్ (మేడిపల్లి) అధ్యక్షుడిగా తుంగతుర్తి రవి, 10వ డివిజన్ (పీర్జాదిగూడ) అధ్యక్షుడిగా బండి శ్రీరాములు గౌడ్, 11వ డివిజన్ (బోడుప్పల్) అధ్యక్షుడిగా బొమ్మక్ కళ్యాణ్ కుమార్, 12వ డివిజన్ (చెంగిచెర్ల) అధ్యక్షుడిగా పోగుల దిలీప్ రెడ్డిలను నియమించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన డివిజన్ అధ్యక్షులు తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మాట్లాడుతూ పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రతి కార్యకర్తను సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని వారు పేర్కొన్నారు.





# జీరో వేస్ట్ లక్ష్యం దిశగా ఎంఎంసీ దూకుడు

- బీరప్పగడ్డ రోడ్డులో కమిషనర్ స్పాట్ తనిఖీ
- చెత్త పాయింట్లు వెంటనే తొలగించాలని ఆదేశం
- శాశ్వత పరిష్కారానికి కఠిన పర్యవేక్షణ
- ప్రజల భాగస్వామ్యమే కీలకం



**ఉప్పల్, జూలై 2 (జనం సాక్షి):** "జీరో వేస్ట్ – నిర్లక్ష్యం శూన్యం – శుభ్రమైన నగరం" లక్ష్యాన్ని సాధించేందుకు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) మరింత కఠిన చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో ఉప్పల్ పరిధిలోని బీరప్పగడ్డ రోడ్డులో ఎంఎంసీ కమిషనర్ ఆకస్మికంగా స్పాట్ తనిఖీ నిర్వహించారు.

తనిఖీ సందర్భంగా రోడ్డుపై ఉన్న చెత్త, అపరిశుభ్రత పరిస్థితులను పరిశీలించిన కమిషనర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డుపై పేరుకుపోయిన చెత్తను తక్షణమే పూర్తిగా తొలగించాలని, ఏ మాత్రం ఆలస్యం లేకుండా పరిశుభ్రతను పునరుద్ధరించాలని సూచించారు.

అలాగే రహదారులపై అనేక చోట్ల ఏర్పడుతున్న చెత్త నిల్వ పాయింట్లను శాశ్వతంగా తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఇవి మళ్లీ మళ్లీ ఏర్పడకుండా ఉండేందుకు కఠినమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశుభ్రత కార్యక్రమాల్లో కేవలం అధికారులు మాత్రమే కాకుండా ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని కమిషనర్ పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను రోడ్లపై వేయకుండా నిర్దిష్ట సేకరణ పాయింట్లలోనే వేయాలని సూచించారు. నగరాన్ని శుభ్రమైన, ఆరోగ్యకరమైన మరియు పచ్చదనంతో నిండిన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు "జీరో వేస్ట్ సిటీ" లక్ష్యంగా నిరంతర చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రతి వీధి, ప్రతి కాలనీ, ప్రతి రహదారి పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. చెత్త సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఆధునిక పద్ధతులు, నిరంతర మానిటరింగ్, వేగవంతమైన స్పందన వ్యవస్థను అమలు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రజలు కూడా దీనిని తమ బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. "శుభ్రమైన వీధులు – ఆరోగ్యవంతమైన పరిసరాలు – పచ్చని మల్కాజ్‌గిరి" అనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు అండగా రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్

- చదువుకు పేదరికం అడ్డు కాకుండా సహకారం అందిస్తాం చక్రవర్తి రెడ్డి



**చేవెళ్ళ, జూలై 02 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో అపార ప్రతిభ దాగి ఉందని వారి చదువుకు అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ అధ్యక్షులు చక్రవర్తి రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ ఊరేళ్ళ వార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 8, 9, 10 తరగతుల 65 మంది, ప్రాథమిక పాఠశాల 5వ తరగతి 20 మంది విద్యార్థులకు విద్యా సామగ్రితో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు క్లబ్ కార్యదర్శి వెంకటరెడ్డి మాట్లాడుతూ... పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ సహకారం కొనసాగుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇలియాస్, యాదగిరి దాతల సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం పాఠశాలలలోని మూత్రశాలలు, మరుగుదొడ్లను పరిశీలించిన రోటరీ ప్రతినిధులు వాటి పునర్నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచిస్తూ, దాతల సహకారంతో అభివృద్ధి పనులకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు బాలామణి, సువర్ణ, రోటరీ క్లబ్ ప్రతినిధులలో సర్వీస్ డైరెక్టర్ అభిషేక్ రెడ్డి, పబ్లిక్ ఇమేజ్ నాగరాజు, సభ్యులు డాక్టర్ రామరాజు, దేవేందర్ రెడ్డి, భాను ప్రకాష్, హనుమంత్ రెడ్డి, సుభాష్, ఉపాధ్యాయులు మహమ్మద్ అక్బర్, కృష్ణ, ప్రకాష్ రెడ్డి, రాఘవేందర్, ప్రవీణ్, చాముండేశ్వరి, నర్మదా, ప్రసన్నలక్ష్మి, వల్లి కుమారి, వెంకటేశం, సునీత తదితరులు పాల్గొన్నారు.



# హస్తినాపురం డివిజన్‌లో విస్తృతంగా ఎస్ఐఆర్ కార్యక్రమం

**హయత్‌నగర్, జూలై 2 (జనం సాక్షి):** ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా హస్తినాపురం డివిజన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్ గౌడ్ బీజేపీ బీఎల్‌ఏలు, బీఎల్‌ఓలు, పార్టీ కార్యకర్తలతో కలిసి పలు బూత్‌ల పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారమ్‌లు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను సరిచూసుకుని అవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా ఎరుకల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకుని ఎన్యూమరేషన్ ఫారమ్‌లను సకాలంలో పూర్తి చేసి సంబంధిత బీఎల్‌ఓలకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ కాలనీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, సౌత్ కాలనీ ఉపాధ్యక్షుడు నల్లారెడ్డి, రాజేందర్, బీజేపీ బీఎల్‌ఏ-2 సభ్యులు గౌని వెంకటేష్ గౌడ్, పాశం జీవన్ రెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి, సాయి కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, సందీప్, మల్లేష్ యాదవ్, కాంతారెడ్డి, సతీష్, బీఎల్‌ఓలు సత్యనారాయణ, వెంకటాచారి, భాస్కర్ యాదవ్, వెంకటేష్, శంకర్, శ్రీనివాస్ గుప్తా, కనకరాజు గౌడ్, ఆంజనేయులు గౌడ్, పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి

**వనస్థలిపురం, జూలై 2 (జనం సాక్షి):**
వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఉదయం 5.15 నుంచి 5.30 గంటల మధ్య హర్ష టయోటా ఎదురుగా, మల్లికార్జున్ నగర్ కాలనీ కమాన్ సమీపంలో రోడ్డు డివైడర్ పక్కన నడుచుకుంటూ వెళ్తున్న సుమారు 40-45 సంవత్సరాల వయస్సు గల వ్యక్తిని వెనుక నుంచి వచ్చిన గుర్తుతెలియని లారీ ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయాలు, రెండు చేతులు విరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బక్కపలుచని శరీరాకృతి, నలుపు-తెలుపు జుట్టు, ముదురు ఆకుపచ్చ కార్టూన్ టీ-షర్ట్, ఆకుపచ్చ ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు తెలిసిన వారు వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌ను 8712662280, 8712662300 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా చేకూర్త గోపాల్ రెడ్డి



**శంకర్ పల్లి, జూలై 02 (జనం సాక్షి) :** మండలంలోని మహాలింగాపురం గ్రామానికి చెందిన చేకూర్త గోపాల్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా గురువారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మరియు పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ సాతా ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# హయత్‌నగర్‌లో హనీ మోటార్స్ మల్టీ బ్రాండ్ కార్ సర్వీస్ ప్రారంభం



**హయత్‌నగర్, జూలై 2 (జనం సాక్షి) :** పాత జాతీయ రహదారికి ఆనుకుని నూతనంగా ఏర్పాటు చేసిన హనీ మోటార్స్ మల్టీ బ్రాండ్ కార్ సర్వీస్ కేంద్రాన్ని హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందిస్తూ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్థానికంగా ఆధునిక సౌకర్యాలతో కూడిన కార్ సర్వీస్ కేంద్రాలు ఏర్పాటవడం హయత్‌నగర్ ప్రాంత అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్, సంస్థ నిర్వాహకులు, స్థానిక ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా నడుస్తున్న జూనియర్

### కళాశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్



**హయత్‌నగర్, జూలై 2 (జనం సాక్షి) :** అకడమిక్ పేర్లతో, ఐఐటీ, నీట్, జేఈఈ మెయిన్స్ కోచింగ్ పేరుతో అనుమతులు లేకుండా నడుస్తున్న జూనియర్ కళాశాలలు, హాస్టళ్లపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్‌నగర్ ప్రాంతంలో పలు కళాశాలలు ప్రభుత్వ అనుమతులు లేకుండానే నిర్వహణ కొనసాగిస్తూ విద్యార్థుల నుంచి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్న సంస్థలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఐఐటీ, నీట్, జేఈఈ మెయిన్స్ కోచింగ్ పేరుతో రహస్యంగా జూనియర్ కళాశాల నిర్వహిస్తున్న చంద్ర కాలేజీపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా నడుస్తున్న కళాశాలలు, హాస్టళ్లపై జిల్లా విద్యాశాఖ అధికారి (డీఐఈఓ) ప్రత్యేక తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాషా, హరీష్, సాయి, శశి, విష్ణు, రవితేజ పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడిగా బోనాల శంకర్



**కూకట్ పల్లి జులై 02(జనంసాక్షి ):**
కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసి యువతలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బోనాల శంకర్‌ను తాజాగా కైతలపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించింది. పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ, ప్రతి ఉద్యమంలో ముందుండే నాయకుడికి ఈ బాధ్యతలు అప్పగించడం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. బోనాల శంకర్ నియామకం ద్వారా కైతలపూర్ డివిజన్‌లో పార్టీ సంస్థాగతంగా మరింత బలపడుతుందని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. స్థానిక సమస్యలపై ప్రజల తరఫున పోరాడుతూ, యువతను కాంగ్రెస్ వైపు ఆకర్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారని నాయకులు పేర్కొంటున్నారు. త్వరలో డివిజన్ స్థాయిలో బూత్ కమిటీలు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై ఉద్యమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం.

# బీసీ ఉద్యమంపై ఆర్. కృష్ణయ్యతో బీసీ నాయకుల భేటీ

- రాజకీయ సాధికారతే లక్ష్యం... బీసీలు ఐక్యంగా ఉద్యమించాలి.
- రాజకుమార్ కందుకూరి నేతృత్వంలో తాండూరులో బీసీ ఉద్యమం బలోపేతం.
- తాండూరు బీసీ సంఘం ప్రతినిధులు



తాండూరు జులై 2(జనంసాక్షి)బీసీ ఉద్యమంపై ఆర్. కృష్ణయ్యతో తాండూరు బీసీ నాయకుల భేటీ అయ్యారు. గురువారం హైదరాబాద్‌లోని బీసీ భవన్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాండూరు నియోజకవర్గంలో బీసీల రాజకీయ, సామాజిక సాధికారత కోసం కొనసాగుతున్న ఉద్యమాలు, చేపడుతున్న కార్యక్రమాలు, స్థానిక సమస్యలపై జరుగుతున్న పోరాటాలను నాయకులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, వచ్చే నెలలో ఢిల్లీలో బీసీల హక్కులు, రాజకీయ సాధికారత, రిజర్వేషన్ల పరిరక్షణ, రాజ్యాంగబద్ధ హక్కుల సాధన కోసం భారీ స్థాయిలో "బీసీ దండోరా" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా, తాండూరులో రాజకుమార్ కందుకూరి నేతృత్వంలో బీసీ ఉద్యమం బలంగా కొనసాగుతుండటం అభినందనీయమని, ఉద్యమాన్ని మరింత విస్తరించి బీసీల హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని సూచించినట్లు నాయకులు తెలిపారు. ఈ భేటీలో తాండూరు ప్రాంతానికి చెందిన బీసీ సంఘంప్రతినిధులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మొబైల్స్ షోరూమ్ ను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్‌నగర్, జూలై 2 (జనం సాక్షి) :** హయత్‌నగర్ జాతీయ రహదారికి ఆనుకుని నూతనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప మొబైల్స్ షోరూమ్‌ను హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యుత్తమ మొబైల్ ఉత్పత్తులు, నాణ్యమైన సేవలతో వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించాలని ఆకాంక్షించారు. హయత్‌నగర్ ప్రాంతంలో వ్యాపార రంగం మరింత అభివృద్ధి చెందడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకుడు వెంకటరత్నం మాట్లాడుతూ అయ్యప్ప మొబైల్ షోరూం ప్రారంభోత్సవానికి విచ్చేసిన, అతిథులకు, శ్రేయోభిలాషులకు, కస్టమర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. అన్ని రకాల మొబైల్స్ ను, విడి భాగాలను సామాన్యులకు అందుబాటు



ధరలలో అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చేన్నగొని శ్రీధర్ గౌడ్, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్క రవీందర్ గౌడ్, నక్క రాజేష్, సాయి ప్రసాద్, ప్రేమ్, చింటూ, కస్టమర్లు, స్థానిక ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేస్తే వదవులు వరిస్తాయి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి



**మొయినాబాద్, జూలై 02, జనంసాక్షి:** కష్టపడి పార్టీలో వని చేసిన వారికి ఎన్నటికైనా ఫలితం దక్కుతుందని వదువులు వరిస్తాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ నగర్ మాధవరెడ్డి పేర్కొన్నారు. గురువారం టీపీసీసీ అధ్యక్షుడు మ హేష్ కుమార్ గౌడ్ రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని నియమిస్తు ఉత్తర్వులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా నూతన కమిటీలో శ్రీరామ్ నగర్ గ్రామానికి చెందిన మాధవరెడ్డి పేరు రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనను ఎన్నుకోని నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు నర్సింహ్మారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో దాదాపు 40 సంవత్సరాలుగా ఒకే పార్టీలో వని చేస్తున్నట్లు తెలిపారు. మొదట విద్యాకమిటీ వార్డు మెంబర్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఎంపిటీసీగా, మండల ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులుగా వివిధ పదవులు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షుడు ప్రకటించిన జిల్లా కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేస్తానని తెలిపారు.

# నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం

## డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్.

తాండూరు, జులై 2( జనంసాక్షి)ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం తాండూరు డిపో పరిధిలో 'డయల్ యువర్ డిఎం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. జులై 3వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనుంది. ప్రయాణికులు తమ సమస్యలను నేరుగా డిపో మేనేజర్ దృష్టికి తీసుకురావడానికి 9063469572 నంబరుకు ఫోన్ చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. బస్సు సర్వీసులు, సౌకర్యాలు, సిబ్బంది ప్రవర్తన తదితర అంశాలపై ఫిర్యాదులు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

# డీఎస్పీ అంజయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన మహమ్మద్ సలావుద్దీన్.

ధారూర్ జూలై 2(జనంసాక్షి) : వికారాబాద్ డీఎస్పీ అంజయ్యను గురువారం డీఎస్పీ కార్యాలయంలో నాగసముందర్ గ్రామానికీ చెందినా మహమ్మద్ సలావుద్దీన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి. పూలదండతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏస్ కే రషీద్. యండి షరీఫ్ పలువురు సామాజిక కార్యకర్తలు. తర ప్రముఖులు పాల్గొన్నారు.

# మండల ఇన్చార్జీ ఎంపీవోగా మల్లేష్ గౌడ్

**మొయినాబాద్,జూలై02 జనంసాక్షి:** మొయినాబాద్ మండల ఇన్చార్జీ ఎంపీవోగా మల్లేష్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. మొయినాబాద్ మండలంలో ఎంపీవో పని చేసిన వెంకటేశ్వర్రెడ్డి ప్రమోషన్తో ఎంపీవోగా నల్గొండ జిల్లా మునుగోడు మండలానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో అప్పారెడ్డిగూడ పంచాయతీ కార్యదర్శి, మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఇన్చార్జీ ఎంపీవోగా బాధ్యతలను చేపట్టి విధులు నిర్వహిస్తున్నారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సెక్రటరీగా కుంచె సాయికిరణ్ గౌడ్ నియామకం



**హయత్ నగర్, జూలై 2 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుంచె సాయికిరణ్ గౌడ్‌ను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీగా నియమించారు. ఈ మేరకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యుడు మధు యాష్కి గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కుంచె సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన మధు యాష్కి గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులందరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పాత కక్షలతో వ్యక్తిపై కట్టెలతో దాడి..!!

**నవాబుపేట్ జూలై 2 ( జనం సాక్షి) :** నవాబుపేట్ మండల పరిధిలోని కుమ్మరిగూడెం గ్రామంలో బుధవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో గ్రామానికి చెందిన సూర్యాపేట రామచంద్రయ్య దానిలో నడుచుకుంటూ పోలం వద్దకు వెళుతున్నాడు అదే గ్రామానికి చెందిన ఏక్ మామిడి వెంకట్ రెడ్డి గ్రామం నుండి బైక్ పై వెళుతున్న సందర్భంగా ముందుగా వెళుతున్న రామచంద్రయ్యకు బైకు తగిలించాడు వెంటనే ఇద్దరి మధ్యనా గొడవ సాగింది. అంతలోనే గతంలోన ఇద్దరి మధ్యన పాత కక్షలు ఉండేవి అని గ్రామ ప్రజలు తెలిపారు. పాత కక్షలు మనసులో పెట్టుకొని సూర్యాపేట రామచంద్రయ్య దారిలో నడుచు కుంటూ వెళుతున్న సమయంలో అదే గ్రామానికి చెందిన ఏక్ మామిడి వెంకటరెడ్డి వెనుక నుండి బైక్ మీద వచి బైక్ నీ తగిలించాడు. ఇద్దరి మధ్య గొడవలు కొనసాగుతుండగా వెంటనే గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. జరిగిన సంఘటనపై ఎస్సై గిరి సిబ్బందితో గ్రామానికి వెళ్లి సంఘటనపై విచారణ చేశారు. వెంకట్ రెడ్డి, అతని కొడుకు సిద్దేశ్వర రెడ్డి తన కుటుంబ సభ్యులు కలిసి రామచంద్రయ్య అతని భార్య పై కట్టలతో దాడి చేయడం జరిగింది దాడిలో భాగంగా రామచంద్రయ్యను తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రామచంద్రయ్యను తరలించడం జరిగింది ఏక్ మామిడి వెంకట్ రెడ్డి అతని కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని ఎస్సై గిరి తెలిపారు.

# తాండూర్‌లో యుఐడిఎఫ్ నిధులతో డ్రైనేజ్ పనులకు శ్రీకారం



**తాండూరు జులై 2(జనంసాక్షి)** పట్టణ అభివృద్ధి లో భాగంగా యుడిఐఎఫ్ కింద మంజూరైన రూ.5 కోట్ల నిధులతో చేపట్టనున్న డ్రైనేజ్ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ నిరజాబాల్ రెడ్డితో కలిసి వార్డ్ నెం. 7వ కౌన్సిలర్ ఇర్షాద్ ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఇర్షాద్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. యుడిఐఎఫ్ నిధులతో మొదట డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరుస్తున్నాం. కేవలం వార్డ్ నెం. 7 మాత్రమే కాకుండా మొత్తం తాండూర్ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు. డ్రైనేజ్ సమస్య పరిష్కారంతో వర్షాకాలంలో కాలనీల్లో నీరు నిలిచే ఇబ్బందులు తొలగిపోతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# డీ-అడిక్షన్ కేంద్రంలో యువకుడి అనుమానాస్పద మృతి

హయత్ నగర్, జూలై 2 (జనం సాక్షి)

వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ డీ-అడిక్షన్ (రిహాబిలిటేషన్) కేంద్రంలో చికిత్స పొందుతున్న యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల వివరాల ప్రకారం, సరూర్‌నగర్ లింగోజిగూడకు చెందిన కె. మణిదీప్ (28) జిమ్ ట్రైనర్‌గా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిస కావడంతో కుటుంబ సభ్యులు అతడిని జూన్ 29న ఆటోనగర్‌లోని వేద రిహాబిలిటేషన్ సెంటర్‌లో చేర్పించారు.

జూలై 1 సాయంత్రం 4 గంటల సమయంలో రిహాబిలిటేషన్ సెంటర్ నిర్వాహకుడు కొండల్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి మణిదీప్ ఉరివేసుకున్నట్లు సమాచారం అందించారు. వెంటనే కుటుంబ సభ్యులు ప్రాగ్మా ఆసుపత్రికి చేరుకోగా, అప్పటికే మణిదీప్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ప్రాథమిక సమాచారం ప్రకారం, మణిదీప్ వాష్‌రూమ్‌కు వెళ్లిన అనంతరం అక్కడి వెంటిలేటర్ గ్రిల్‌కు తన బ్యాగ్ స్ట్రాప్‌తో ఉరివేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మద్యానికి బానిసై తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఈ ఘటనకు పాల్పడి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై మృతుడి బావమరిది నాయనోళ్ల అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.